'చెకుముకి సంబరాలను విజయవంతం చేయాలి'

చిన్నకోడూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : నవంబరు 7 నుంచి జేవీవీ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలను ప్రభుత్వ, ప్రైవేయిట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కనకరాజు కోరారు. బుధవారం చిన్నకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల వాల్‌పోస్టర్‌ను హెచ్‌ఎం లక్ష్మయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, మనోజ, విజయకుమారి, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




హుస్నాబాద్‌లోని
సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం

హుస్నాబాద్ ఆసుపత్రి 250 పడకలకు అప్‌గ్రేడ్

- రూ.82 కోట్లు విడుదల

హుస్నాబాద్, అక్టోబరు30 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ 100 పడకల సామాజిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని 250 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ శాఖ రూ. 82 కోట్లు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులను జారీ చేసింది. ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. 250 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పట్టణంలోని ఆసుపత్రిలో మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇందులో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్‌గౌడ్, కౌన్సిలర్లు వల్లపు రాజు, పచ్చిమట్ల శ్రీకాంత్, గట్టు రాములు, పూదరి వరప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, బూరుగు కిష్టస్వామి, కైలు నాయక్, రాంబాబునాయక్ పాల్గొన్నారు.







రహదారి భద్రత జీవితానికి రక్షణ

- కలెక్టర్ మనుచౌదరి


సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి, పక్కన సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత జీవితానికి రక్షణ అని కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీపీ అనురాధ, సంబంధిత శాఖల అధికారులతో డిస్టిక్ లెవెల్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారి భద్రతపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర ఇతర అన్ని రకాల రహదారుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారించేందుకు తగు భద్రతా చర్యలను తీసుకోవాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులను కలిపే ప్రాంతాలలో ఆయా శాఖల రహదారులను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను కత్తిరించి తొలగించాలని, దుద్దెడ, కుకునూరుపల్లి, గౌరారం, వంటిమామిడి గ్రామాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా రెయిలింగ్ షీట్స్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ...ప్రయాణికులు, వాహనదారులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండడం మూలంగా రహదారి ప్రమాదాలను నివారించవచ్చన్నారు. తదనంతరం కలెక్టర్ మను చౌదరి రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రైస్‌మిల్లర్ల మిల్లు సామర్థ్యాన్ని అనుసరించి వరిధాన్యం కేటాయిస్తారని చెప్పారు. ఆలస్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని దింపుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డీఎం ప్రవీణ్, మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.













ఆశావర్కర్ నిజాయితీ

- మునిసిపల్ కమిషనర్ పోగొట్టుకున్న నగదు అప్పగింత


మునిసిపల్ కమిషనర్ నాగేందర్‌కు నగదును అప్పగిస్తున్న దృశ్యం

చేర్యాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్ నిజాయితీని చాటుకున్నారు. చేర్యాల మునిసిపల్ కమిషనర్ నాగేందర్ పోగొట్టుకున్న రూ.39,500 నగదును అప్పగించారు. పట్టణ శివారులోని భద్రకాళీ హోంనీడ్స్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకునూరుకు చెందిన ఓ అంగన్‌వాడీ టీచర్ గాయపడింది. గమనించి సహాయక చర్యలు చేపట్టే క్రమంలో మునిసిపల్ కమిషనర్ డబ్బులు పోగొట్టుకున్నారు. కాసేపటికి ఆ డబ్బులు చేర్యాల మండలం కొత్తదొమ్మాటకి చెందిన ఆశావర్కర్ తాండ్ర నిఖిలకు దొరికాయి. పూర్తివివరాలు తెలుసుకుని ఆమె తన భర్త ద్వారా మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు నగదు అందజేయించింది. నిజాయితీ చాటుకున్న ఆశావర్కర్‌ను మునిసిపల్ అధికారులు, స్థానికులు ప్రశంసించారు.

వెలుగుల పండుగ

- మార్కెట్‌కు దీపావళి కళ..
- పలుచోట్ల పూజ సామగ్రి విక్రయాలు
- బాణసంచా దుకాణాల వద్ద సందడి



సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వెలుగులు నింపే దీపావళి పండుగ వచ్చేసింది. బుధవారం ఆయా మార్కెట్లన్నీ సందడిగా మారాయి. సిద్దిపేటలోని గాంధీ సర్కిల్, మెదక్ రోడ్, రైతుబజార్, హౌజింగ్ బోర్డు వద్ద పూజకు అవసరమయ్యే పూలు, గుమ్మడికాయలు, వివిధ ఆకృతుల్లో ఉన్న దివ్వెలు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. ఇక బాణసంచా దుకాణాల్లో సందడి నెలకొన్నది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు ప్రజలతో కిక్కిరిశాయి. పూల ధరలు, టపాసుల ధరలు ఆకాశన్నంటాయి. మామూలు రోజుల్లో పదుల సంఖ్యలో పలికే పూల రేట్లు.. వందల్లో అమ్ముతున్నారు.



బీసీ ప్రజాభిప్రాయ సేకరణకు కలెక్టర్ల గైర్హాజరు బాధాకరం

- సిద్దిపేట, మెదక్ కలెక్టర్లపై ప్రభుత్వానికి ఫిర్యాదు..
- సంగారెడ్డి కలెక్టర్‌పై అసహనం
- బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

8


మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

టపాసులతో జరభద్రం..

- వెలుగుల పండుగ కారాదు చీకటి
- కాల్చే ముందు జాగ్రత్తలు తప్పనిసరి

8



లారీని ఢీకొట్టిన బైక్.. మహిళ మృతి

● ఇద్దరికి తీవ్రగాయాలు



మృతిచెందిన సవిత



సునీల్‌కుమార్(ఫైల్)

అల్లాదుర్గం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందగా, ఆమె భర్త, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని పెద్దగౌరరం గ్రామానికి చెందిన కోరుబోయిన అంజయ్య హైదరాబాద్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. ఆయన చిన్నమ్మ మరణించడంతో భార్య సవిత(35)తో కలిసి ఈ నెల 27న అంత్యక్రియల కోసం స్వగ్రామానికి వెళ్లాడు. బుధవారం భార్య, అన్న కుమారుడు శరణ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు తిరిగి వెళ్తుండగా అల్లాదుర్గం సమీపంలోని 161వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో బైక్ లారీని బలంగా ఢీకొట్టింది. సవిత అక్కడికక్కడే మృతిచెందగా, అంజయ్య, శరణ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి పెదనాన్న భోజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు


నీటమునిగి యువకుడు..

పెద్దశంకరంపేట, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతిచెందాడు. ఏఎస్‌ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దశంకరంపేటకు చెందిన నాందేడ్ సునీల్‌కుమార్, అతని స్నేహితుడు చంద్రశేఖర్‌తో కలిసి మంగళవారం సాయంత్రం కమలాపూర్ గోపాల చెరువు వద్ద మద్యం తాగారు. అనంతరం వారు చెరువులో ఈతకు దిగగా.. సునీల్ కుమార్ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం సునీల్‌కుమార్ మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దశంకరంపేట ఏఎస్‌ఐ విఠల్ తెలిపిన వివరాలు ప్రకారం.. రేగోడు మండలం పెద్దతండాకు చెందిన మెగావత్ రమేష్, బాచేపల్లితండాకు చెందిన సురేష్ బుధవారం పెద్దశంకరంపేట నుంచి రేగోడుకు బైక్‌పై వెళ్తున్నారు. మల్కాపూర్ చౌరస్తాకు రాగానే బైక్ అదుపు తప్పి ముందు ఉన్న ఇనుప మెట్లను ఢీకొట్టడంతో రమేష్(46) అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాలైన సురేష్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దీపావళి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
శాంతి 70 - నారాయణగూడ 2.15,9.15
తారకరామ - కాచిగూడ 11.15,6.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 7.30am
ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.00,1.00,7.30,10.50
AAA ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.25,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,4.50,9.50,8.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.40,7.40 తమిళ్: 10.50,4.10,11.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.35,11.30,1.05,3.00,7.30,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.45,4.00,11.10
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55,12.40,4.10,7.40,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,11.10,2.40,6.10,9.40,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50,12.30,4.00,7.30,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,12.10,3.40,7.10,10.10,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.50,12.10,3.40,7.10,10.00,10.40
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 12.30,7.30,11.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,12.00,3.30,7.00,10.30
PVR ప్రిజ్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.35,12.30,4.00,7.30,11.00
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.45,3.20,6.55,7.15,10.30
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,2.50,6.25,10.00
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,11.50,2.30,6.00 7.00,9.40,10.40
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.45,11.55,2.20,6.00 7.00,9.30,10.40
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,4.00,6.45,10.20
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,12.15,3.50,7.30,10.40
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.20,12.15,3.50,7.40,10.40
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.20,12.45,4.20,7.00,11.20
Cinepolis సుధా - శాలిబండ 10.10,1.35,4.10,7.45,11.20
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,12.15,3.50,4.20,6.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.35,7.40,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.10,1.30,4.35,7.40,10.45
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.00,1.10,4.30,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.30,7.40,10.45
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.30,7.40,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.20,12.45,1.15,4.10,7.35,11.00
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.15,4.10,7.35,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.15,4.10,7.35,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.35,12.30,7.20,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.35,12.30,7.20,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,4.15,7.15,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,12.35,4.15,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,4.30,7.15,11.00
స్కైమాల్ - సనత్‌నగర్ 12.30,6.45
టివోలి - సికింద్రాబాద్ 10.45,2.00,7.30,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.10,4.40,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 9.30pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 7.45,11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.50,1.10,4.30,7.55,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.45,11.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాక్షూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ - అంబర్‌పేట్ 6.15,9.15
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 11.15,6.00
BR హైటెక్ - మాదాపూర్ 8.00am
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am
శ్రీరాములు - మూసాపేట్ 7.45am
గోకుల్ - ఎర్రగడ్డ 8.00am
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15
SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.35,2.25,5.10,8.00,10.50
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.35,4.10, 4.40,7.20,7.40,10.25,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.00,12.15,1.15,3.30 4.30,6.45,7.45,10.00,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.30,12.45,7.30,10.45
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.05,11.00,
PVR గలేరియా - పంజాగుట్ట 9.00,10.20,12.15,1.35, 3.30,6.45,7.25,10.00,10.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.15,10.00,12.30,3.45, 4.30,7.00,10.15,10.55
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.30,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,10.00,1.15,3.50, 4.30,7.45,10.30,11.00
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 9.15,12.30,3.45,4.30,7.00,10.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.15,1.00,12.30,3.45, 4.30,7.00,10.15,10.55
PVR ప్రిజ్మ్‌మాల్ - గచ్చిబౌలి 9.15,12.30,3.45,4.30,7.00,10.15
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.20,10.00,1.15,4.30,7.45,11.00
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.30, 7.15,7.45,10.40,11.00
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,11.00
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.00,4.20,7.35,10.50
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.00,10.00,1.15,4.15, 4.30,7.45,11.00,11.20
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.00,10.00,1.15,4.30,7.25,11.00,11.20
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.00,9.40,12.15,1.25,3.30 6.45,7.55,10.00,11.10
Cinepolis సుధా - శాలిబండ 9.30,10.15,12.45,1.30, 4.00,8.00,10.30,11.15
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.00,10.10,12.55,1.25,4.40 7.55,10.45,10.55,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.30,7.30,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.35,7.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.45,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.30,7.35,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.25,4.35,7.25,10.35
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.30,10.40
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.45,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 9.45,1.15,3.45,7.30,10.05
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,11.00,2.00,5.00,8.00,10.55
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 9.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.15,12.30,1.40,3.45,7.00,8.00,10.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.45,7.50,10.50
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాక్షూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,2.45,6.15,9.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
VLS శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
ASIAN ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00



RAMAKRISHNA GLITTERATI - ABIDS
VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
TARAKARAMA 70MM - KACHIGUDA
SRISAIRAJA MUSHEERABAD | METRO 70MM BAHADURPURA | MEGHA DILSUKHNAGAR
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS |SPI S2 - MALLAPUR GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA |MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | SHA | JP CINEMAS | GPR |LAXMIKALA CINEPRIDE
MIRAJ: DILSUKHNAGAR | CHANDANAGAR | BALANAGAR | MIYAPUR | MALKAJGIRI
TIVOLI | MOVIE MAX AMR MALL MOULALI | APARNA NALLAGANDLA
AAA CINEMAS - AMEERPET | MOVIE TIME GACHIBOWLI AMEERPET - SKYMALL

కె.జి.ఎఫ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ అందించిన కథతో రాబోతున్న గొప్ప చిత్రం "బఘీర
దీపావళి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 2.15,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.50,7.55,10.50 కన్నడ: 1.25PM
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.40,7.05,10.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.15,12.35,7.15,10.40
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,1.20,4.45,7.45,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,12.35,7.15,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 11.55,3.20,6.45,10.10
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.15,12.40,7.20,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,12.35,7.15,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 12.25,4.20,7.05,11.00
PVR ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.40,4.40,10.40
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.15,12.40,7.20,10.45
PVR ప్రిజ్మ్ మాల్ - గచ్చిబౌలి 10.40,4.40,10.40
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.00,3.30,6.55,10.20
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.25,7.25,10.40
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,12.35,4.00,7.25,10.40
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.35,3.00,6.25,9.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.40,12.35,6.35,10.40
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.15,1.05,7.40,11.05
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.30,1.05,7.50,11.15
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.45,5.10,7.40,11.10
Cinepolis సుధా - శాలిబండ 10.10,4.40,11.20
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,12.30,7.55,10.15
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.30,7.35,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.25,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.35,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35,1.40,4.35,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,1.30,7.35,10.40
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50,4.40,10.30
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.50,4.40,10.30
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.50,4.40,10.30
సినీటౌన్ - మియాపూర్ 10.40,3.50,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,3.50,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,4.30
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్ 1.20,7.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.30,7.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్ 2.15pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.45,4.15,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.35,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.25,4.40 కన్నడ: 1.00,7.00
తారకరామ 70 - కాచిగూడ 2.15,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
తాక్షూరి - ఇసిఐఎల్ 11.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE




సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.55pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.15pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.50pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 3.05pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 3.25pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.45pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.05pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm

దీపావళి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
విమల్ 70 - బాలానగర్ 11.45,2.55,7.00,10.20
తాక్షూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 2.15,6.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
స్వప్న - కాటెదాన్ 2.15,9.00
రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.10,4.45,7.35,10.50
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.05
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.15,4.30,7.15,10.15
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.05,4.20,7.35,10.50
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.45,4.00,7.15,10.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.50,12.55,4.10,7.25,10.40
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.45,7.35,10.40
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.35,12.50,7.45,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.20,4.30,7.40,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.15,7.55
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,1.15,7.20,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,1.20,4.30,7.40,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.15,4.05,7.45,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.05,1.15,4.20,7.20,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.10,4.20,7.30,10.40
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,1.15,7.45,11.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.15,4.05,7.45,11.00
PVR ప్రిజ్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,1.15,7.45,11.00
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.40,8.00,11.10
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.30,1.40,8.00,11.10
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.30,1.40,8.00,11.10
సినీటౌన్ - మియాపూర్ 2.00,5.00,8.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,5.00,8.00
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,2.00,4.30,10.55
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.00,5.00,7.30,10.55
స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,7.30
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.50,1.55,4.30,11.05
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.50,1.55,4.30,11.15
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.50,4.40,7.55,11.05
Cinepolis సుధా - శాలిబండ 9.40,1.25,4.45,8.05
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.15,1.05,4.05,7.30,11.20
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.15,7.40,10.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.50,4.40,7.50,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.25,7.40,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.40,7.40,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 1.45,4.40,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.45,7.30,10.25
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,4.45,7.50,10.45
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.35,7.30,10.35
షా షహెన్‌షా - చింతల్ 2.45,6.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.25,2.45,6.25,9.40
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.10,4.15,7.30,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,1.30,2.10,4.35,8.10,10.30
GEETHA FILM DISTRIBUTORS



ADVANCE BOOKINGS ARE NOW OPEN
VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
RAMAKRISHNA 70MM - ABIDS
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAH ILLS | SPI S2 - MALLAPUR GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: MANJEERA LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE |RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | JP CINEMAS | CINEMART | LAXMIKALA CINEPRIDE
MIRAJ: SHALINI SHIVANI - DILSUKHNAGAR | BALANAGAR GEETHA - CHANDANAGAR | MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI
TIVOLI | MOVIE MAX AMR MALL MOULALI
AAA CINEMAS - AMEERPET | MOVIE TIME SKYMALL SANATHNAGAR
PLATINUM MOVIE TIME - GACHIBOWLI GOLD SPOT - AMEERPET | APRNA CINEMAS NALLAGANDLA
MEGHA DILSUKHNAGAR | VIMAL 70MM BALANAGAR | METRO 70MM BAHADURPURA

దీపావళి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



తమిళ్ వర్షన్
AMB ఎ.ఎం.బి - గచ్చిబౌలి 4.45pm
సత్యం - అమీర్‌పేట్ 4.20pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.50,7.55,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,4.10,11.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.45, 3.15,6.45,10.15
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 4.00pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,6.25,10.00
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.40,7.45
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 12.55,7.45
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,4.05,7.45
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,3.55,7.20
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.00,4.15,7.35,11.00
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.35,11.00
GLOBAL CINEMAS RELEASE



నవోదయ దరఖాస్తుకు నవంబరు 9 వరకు గడువు

వర్గల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరానికి 9వ తరగతి, 11వ తరగతులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును పెంచినట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ బుధవారం తెలిపారు. నవంబరు 9 వరకు గడువు పొడగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాలోని విద్యార్థులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు గడువు పెంచినట్లు తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశానికై పరీక్ష రాసే విద్యార్థులు ప్రస్తుత సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ తేది 01-05-2010 నుంచి 31-07-2012 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. 11వ తరగతిలో ప్రవేశ పరీక్ష రాసేవారు ప్రస్తుత సంవత్సరంలో పదవ తరగతి చదువుతూ తేది 01-06-2008 నుంచి 31-07-2010 మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలేనని సూచించారు. 8వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్ష తేది 08-02-2025న నిర్వహించనున్నట్లు తెలిపారు.

'కేసీఆర్ చరిత్రను చెరిపేయడం అసంభవం'

గజ్వేల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ చరిత్రను చెరిపివేయడం అసంభవమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పేరు ఎప్పటికి చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. కేసీఆర్ పేరును చెరిపివేయడం రేవంత్‌రెడ్డి తోనే కాదు ఎవరితోనూ కాదన్నారు. రేవంత్‌రెడ్డి మాటలు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.

బాలిక అత్యాచార ఘటనలో ఇరువురు మైనర్లు

హుస్నాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్ పట్టణంలో మూడు రోజుల క్రితం జరిగిన గిరిజన బాలిక సామూహిక అత్యాచార సంఘటనలో ముగ్గురు యువకులతో పాటు ఇరువురు మైనర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని బుధవారం జువైనల్ ఆఫీసర్ ఎదుట హాజరుపరిచి జువైనల్ హోంకు తరలించినట్లు చెప్పారు.






బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జిల పెంపు నిర్ణయాన్ని రద్దు చేసుకుందని పేర్కొంటూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత తదితరలుఉ పాల్గొన్నారు.








ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

చేర్యాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, అధ్యాపకులు విధిగా ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాదగిరి, కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్‌కుమార్ అన్నారు. చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఓటరు దరఖాస్తు ఫారాలను అందించారు.















ర్యాలీలు, ధర్నాలతో రాష్ట్రం అట్టుడుకుతుంది


● గజ్వేల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ర్యాలీలు, ధర్నాలతో అట్టుడుకుతుందని గజ్వేల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ శాఖ సిబ్బంది రోడ్డుపైకి వచ్చి ధర్నా చేయడం, సచివాలయాన్ని ముట్టడించడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం పోలీసులకు ఇచ్చిన ఏక్ పోలీస్ విధానం అమలు చేస్తామని పోలీసులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ అమలు చేయడంలో విఫలమైందన్నారు. గత పది నెలల కాలంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఫీజు రీయంబర్స్‌మెంట్ కాక విద్యార్థులు, ఏఈవోలు, గ్రూప్-1 అభ్యర్థులు,హైడ్రా బాధితులు ఇలా అనేక మంది రోడ్లు ఎక్కుతున్నారని, ప్రభుత్వానికి ఇంత జరుగుతున్నా చీమ కుట్టినట్లైనా లేదన్నారు. రోజుకో డ్రామాతో డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.











బీజేపి సభ్యాత్వాల నమోదుకు స్పెషల్ డ్రైవ్

హుస్నాబాద్‌రూరల్, అక్టోబరు 30: హుస్నాబాద్ మండలంలో బీజేపీ సభ్యాత్వాల నమోదు స్పెషల్ డ్రైవ్ జోరందుకుంది. బుధవారం మండలంలోని బంజేరుపల్లి, పోతారం(ఎస్) కూచనపల్లి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ,బత్తుల శంకర్‌బాబు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీతో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు యువత ఆకర్షితులౌతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది బీజేపీ సభ్యత్వం పొంది ఉన్నారని దీంతో దేశంలో అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానాల జయశ్రీ, బాల్‌రాజు, భైరి కిరణ్, రంజిత్ పాల్గొన్నారు.













బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్యయాదవ్

బీసీ ప్రజాభిప్రాయ సేకరణకు కలెక్టర్ల గైర్హాజరు బాధాకరం

- సిద్దిపేట, మెదక్ కలెక్టర్లపై ప్రభుత్వానికి ఫిర్యాదు..
- బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్
- స్వాగతం పలుకనందున సంగారెడ్డి కలెక్టర్‌పై అసహనం

సంగారెడ్డి టౌన్ / సంగారెడ్డి రూరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి మెదక్, సిద్దిపేట కలెక్టర్లు గైర్హాజరు కావడం బాధాకరమని బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. బీసీ కమిషన్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థలవారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లను దామాషా ప్రకారం ఖరారు చేసే అంశంపై సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఉమ్మడి జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు, మెదక్, సిద్దిపేట అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల కలెక్టర్లు హాజరుకాకపోవడంపై కమిషన్ చైర్మన్ నిరంజన్ ఆక్షేపించారు. వారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. అంతకుముందు సంగారెడ్డి కలెక్టరేట్‌కు చేరుకున్న బీసీ కమిషన్ బృందానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలకకపోవడంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించేందుకు కమిషన్..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించేందుకే బీసీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. త్వరలో కుల గణన చేపట్టనున్నామని, బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాల అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మెంచు నగేష్, ఎండీ హమీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, బీసీ కుల సంఘాల నాయకులు పట్లం మాణిక్యం, పులిమామిడి రాజు, బీరయ్య యాదవ్, నాగరాజు గౌడ్, ఆశన్నగౌడ్, రమేష్‌గౌడ్, టీఎన్‌జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

వెలుగుల పండుగ.. కారాదు చీకటి..

- టపాసులతో జర భద్రం..
- కాల్చే ముందు జాగ్రత్తలు తప్పనిసరి

మెదక్ కల్చరల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగ వచ్చిందంటే చాలు పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా జరుపుకొంటారు. ఈ సంతోషంలో అజాగ్రత్త, చిన్న చిన్న తప్పులతో టపాసులు పేల్చుతూ ప్రమాదాల బారిన పడి జీవితాన్ని అంధకారం చేసుకుంటుంటారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.



జాగ్రత్తలివే..

టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు రాజుకుంటే వెంటనే ఆర్పడానికి పక్కనే బకెట్లలో నీళ్లు నింపి పెట్టుకోవాలి. పిల్లలు, పెద్దలు అందరు కాటన్ దుస్తులు వేసుకోవడం మంచిది. ఒక వేల ఒంటిపై అగ్గి పడి మంటలు వస్తే దుప్పటి కప్పి మంటలు ఆర్పడం ఉత్తమం. ఫైర్ స్టేషన్ నంబర్ అందుబాటులో ఉంచుకోవాలి. పిల్లల చెవులలో కాటన్ పెట్టడం మరువకూడదు. ఎందుకంటే పిల్ల కర్ణభేరికి పెద్ద చప్పుడు తట్టుకొనే శక్తి ఉండదు. డబ్బాలు, ప్లాస్టిక్ వస్తువులలో, చేతిలో పట్టుకొని, ఇంటిలోలపల కాల్చడం వంటివి చేయకూడదు. సగం కాలిన తర్వాత, కాలి ఆగిపోయాక పిల్లలు దగ్గరకు వెళ్లి ముట్టడం లాంటివి చేస్తుంటారు. ముందుగా వాటిపై నీళ్ల పోసి చల్లార్చిన తర్వాతనే దగ్గరకు వెళ్లాలి. అధిక రక్త పోటు, హృదయ సంబంధిత వ్యాధిగ్రస్తులు పటాసుల చప్పుడుకు దూరంగా ఉండాలి. బాణాసంచా కాల్చిన తర్వాత చేతులను పరిశుభ్రంగా కడిగిన తర్వాతే ఆహారపదార్థాలు తినాలి. ఒక వేళ గాయాలైతే వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలి.

ప్రథమచికిత్స ఇలా చేయాలి...

ఒక వేళ ప్రమాదం జరిగితే వెంటనే చేసుకొనే ప్రథమచికిత్సపై అవగాహన కలిగి ఉండాలి. ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే అగ్నికి దూరంగా ఉంచాలి. మంట అంటుకున్న చోట బట్టలను తొలగించాలి. ఇన్ఫెక్షన్ కాకుండా రుద్దడానికి బర్నాల్, దూది, అయోడిన్, టించర్, డెటాల్ లాంటివాటిని అందుబాటులో ఉంచుకోవాలి. ఒక వేళ గాయం పెద్దదిగా ఉంటే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. గాయాలపై ఐస్ తో మర్దన చేయకూడద. వెన్న, గ్రీస్, పౌడర్, ఆయిల్ లాంటివి పూయకూడదు. వీటి వల్ల ఇన్ఫెక్షన్ పెరిగే అవకాశం ఉంది.

24 గంటలూ అందుబాటులో '108'

- స్టేట్ ఆపరేషన్స్ హెడ్ ఖలీద్



సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగను పురస్కరించుకొని 108 అంబులెన్స్‌ను 24 గంటలూ అందుబాటులో ఉంచుతున్నట్లు 108 స్టేట్ ఆపరేషన్స్ హెడ్ ఖలీద్ తెలిపారు. దీపావళికి 8 నుంచి 15 శాతం వరకు అత్యవసర పరిస్థితులు పెరుగుతాయని అంచనా ఉందన్నారు. ప్రమాదం జరిగితే 108 సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలన్నారు. కాలిన గాయాలపై సాధారణ నీరు 10 నుంచి 20 నిమిషాలు పోయాలని సూచించారు. శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పి ఉంచాలన్నారు. పొగతో కేసులు సగటు కంటే అధికంగా ఈ సారి 138 నుంచి 150 అత్యవసర కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

మల్లన్న ఆలయం వద్ద మహిళా అఘోరీ..



మల్లన్న ఆలయం వద్ద మహిళా అఘోరీతో మాట్లాడుతున్న పోలీసులు

చేర్యాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లన్న దర్శనార్థం వచ్చిన మహిళా అఘోరీ బుధవారం ఆలయం వద్ద హల్‌చల్ చేసింది. సనాతన ధర్మం కోసం ఆత్మార్పణం చేసుకుంటానని ప్రకటించిన నేపథ్యంలో మల్లన్న ఆలయానికి రావడంతో పోలీసులు భారీగా మొహరించారు. నేడు ఉదయం మల్లన్న దర్శనార్థం వస్తానని చెప్పి అక్కడ నుంచి కారులో వెళ్లిపోయింది. కొద్ది దూరం ప్రజలు కారును వెంబడించారు. దీంతో మహిళా అఘోరీకి పోలీసులు భద్రత కల్పించారు. కొమురవెల్లి నుంచి వెళ్లిన మహిళా అఘోరీ తిమ్మారెడ్డిపల్లికి వెళ్లి అక్కడి ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసింది.

తారు రోడ్డు కోసం మోకాళ్లపై నిరసన



మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న తండావాసులు

అక్కన్నపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పంతులు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధరావత్‌తండా, పిక్కుతండాలకు సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ బుధవారం వినతిపత్రాలతో మోకాళ్లపై నిలుచుని తండావాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలకు వెళ్లేందుకు రోడ్లు సరిగా లేవని, వర్షాలు పడితే గుంతలు పడి నీళ్లు నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో బీజేపీ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రైనానాయక్, తండావాసులు ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ



ఎంపీపీ కడపల బాల్‌రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న కేసీఆర్

వర్గల్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బుధవారం వర్గల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కడపల బాల్‌రెడ్డి ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. కేసీఆర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించి పాదాభివందనం చేశారు. అనంతరం బాల్‌రెడ్డికి శాలువ కప్పి మండలం పరిస్థితి, ప్రజల యోగక్షేమాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు.

అయ్యో.. వానరమా.. !

- పిల్ల వానరాన్ని కాపాడబోయి మృత్యువాత



అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

చేర్యాల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): తన సంతానాన్ని కాపాడుకునే ప్రయత్నంలో తల్లివానరం రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడింది. చేర్యాలలోని స్థానిక అభయాంజనేయా స్వామి ఆలయం సమీపంలో బుధవారం వానర మూక రోడ్డు దాటుతున్నది. ఇంతలో ఓ వాహనం దూసుకురావడాన్ని గమనించిన తల్లివానరం తన పిల్లవానరాన్ని కాపాడుకునే ప్రయత్నంలో వాహనం ఢీకొని మరణించింది. గమనించిన వీహెచ్‌పీ ప్రతినిధులు తడక లక్ష్మణ్, అయిత సంపత్ తాటిపాముల అజయ్, మల్లం శ్రీనివాస్ తదితరులు తల్లి వానర మృతదేహాన్ని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ముందస్తు దీపావళి సంబురాలు

హుస్నాబాద్‌రూరల్, అక్టోబరు 30: హుస్నాబాద్ పట్టణంలోని సీవీ రామన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం ముందస్తు దీపావళి సంబురాలు జరుపుకున్నారు. పాఠశాల తరగతి గదిలో పూలతో లక్ష్మీదేవికి పూజలు చేసి, మట్టి దీవెల్లో దీపాలను వెలిగించారు. టపాసులు పేల్చి దీపావళి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కేరళా ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో దీపావళి వేడుకల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.

దీపావళి సందర్భంగా టపాసులు పేల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని హుస్నాబాద్ పట్టణంలో జీ్ టౌన్‌షిప్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన నిర్వహించి, 2000 కంటి అద్దాలు 4000 మాస్కులు, ఇయర్‌బడ్స్ ఉచితంగా పంపిణీ చేశారు.

- జగదేవ్‌పూర్: మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పూలతో ముగ్గులు వేసి, విద్యార్థులతో బాణసంచా కాల్చారు.
- సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట పట్టణంలోని అంబిటస్ స్కూల్లో విద్యార్థులు వినూత్నంగా దీపావళి సంబరాలు చేసుకున్నారు. గాలి బెలూన్లు పేల్చి సంబరాలు చేసుకున్నారు. బెలూన్లను గాలి నింపి తర్వాత వాటిని పేల్చటం వల్ల టపాకాయల మాదిరిగా సౌండ్ వస్తుంది, కానీ పర్యావరణానికి ఎలాంటి హానీ జరగదని పాఠశాల ప్రిన్సిపల్ ఎడ్ల జ్యోతి శ్రీనివాస రెడ్డి తెలిపారు.



జగదేవ్‌పూర్: పాఠశాలలో దీపావళి సంబురాల్లో విద్యార్థులు

ముగిసిన ధ్రువపత్రాల పరిశీలన



ధ్రువపత్రాలను పరిశీలిసస్తున్న అధికారులు

సిద్దిపేట కల్చరల్, అక్టోబర్ 30 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ 2024 స్కూలు అసిస్టెంట్, ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ మెరిట్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన బుధవారం పూర్తయింది. రెండు రోజులుగా కొనసాగిన ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో మొత్తం 62మంది అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన పూర్తయింది. 9 మంది వివిధ కారణాలతో గైర్హాజయ్యారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- డీఆర్డీవో పీడీ జయదేవ్ ఆర్య

చిన్నకోడూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు డీఆర్డీవో పీడీ జయదేవ్ ఆర్య సూచించారు. మండలంలోని పెద్దకోడూరు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్‌రెడ్డి, కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పెద్దకోడూరు, అల్లీపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం ఆంజనేయులు ప్రారంభించారు.

- తొగుట: మండలంలోని చందాపూర్, వర్ధరాజ్‌పల్లి, గోవర్ధనగిరి, ఘనపూర్, బండారుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాన్గల్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ హరికృష్ణరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏవో మోహన్ తదితరులు ఉన్నారు.

అక్కన్నపేట: మండలంలోని గోవర్ధనగిరిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు. ఆయనవెంట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, ఐకేపీ ఏపీఎం గొడిశాల శ్రీనివాస్, సీసీ గిరిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు: పెద్దకోడూరులో కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జయదేవ్ ఆర్య

కులమతాలకు అతీతంగా జీవించాలి: అపూర్వరెడ్డి

సిద్దిపేట రూరల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు, సీతారాంపల్లి, నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ రవి, పంచాయితీ కార్యదర్శులు గౌస్, రేఖారాణి, మల్లీశ్వరి, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- చేర్యాల: చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్ కార్యాలయ టైపిస్ట్ రవీందర్, ఏఎస్ఐ నరేందర్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాజయ్య, అంబేడ్కర్ సంఘం నాయ కులు పాల్గొన్నారు.
- మర్కుక్: మండలంలోని అంగడికిష్టాపూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్కుక్ మండల ఎస్ఐ దామోదర్ హాజరయ్యారు.



మర్కుక్: మాట్లాడుతున్న ఎస్ఐ దామోదర్

- రాయపోల్: మండలంలోని గొల్లపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుప్రకాశ్‌రావు, ఏఎస్ఐ కృష్ణంరాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.
- బెజ్జంకి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం బృందంతో కలిసి ఎస్ఐ కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, షీటీం బృందం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

మద్దూరు, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ అధ్యక్షతన ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్స్‌తో పాటు పంచాయతీ సెక్రటరీలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ. ఏజీ రహీం, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ, ఆశాలు పాల్గొన్నారు.

- సిద్దిపేట రూరల్: నారాయణరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండల పరిషత్ కార్యలయంలో తహసీల్దార్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీరాములు, మురళీధర్ శర్మ, ఎంపీవో శ్రీనివాస్‌రావు, ఆర్ఐ అర్జున్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామ్మోహన్

- చేర్యాల: అంగన్‌వాడీ, ఆశ, రెవెన్యూ, పంచాయత్‌రాజ్ తదితర శాఖల సిబ్బందితో చేర్యాల పట్టణంలోని ఓ గార్డెన్స్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు సమీర్ అహ్మద్‌ఖాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మాస్టర్ ట్రైనర్ రామస్వామి పాల్గొన్నారు.
- మర్కుక్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలస్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లకు కుటుంబ సర్వేపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మర్కుక్ మండల ఎంపీడీవో అబ్దలుద్దీన్, తహసీల్దార్ ఆరిఫా, మండల పంచాయతీరాజ్ అధికారి రాజలింగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దేబోరరాణి, ఆర్ఐ చందు, ఏపీఎం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.
- దూళిమిట్ట: మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్యూమేటర్స్, సూపర్‌వైజర్స్ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూధన్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
- జగదేవ్‌పూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర కుటుంబ ఎన్యుమరేటర్స్, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రఘువీరారెడ్డి, మండల పంచాయతీ అధికారి ఖాజా మొహినొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తాం

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): పత్తి మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని రింగ్‌రోడ్డులో నిర్మించిన పత్తి మార్కెట్‌ను, పత్తి మార్కెట్ స్థలాలను పాలకవర్గ సభ్యులు, ఏఎంసీ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో విలువైన స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూమిని కాపాడాలని నిర్ణయించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామని, రైతులు పండించిన పత్తిని విక్రయించేందుకు త్వరలోనే సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఆయనవెంట ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వహీద్, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, రామాగౌడ్, మార్కెట్ సూపర్‌వైజర్ మహిపాల్ తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

హుస్నాబాద్ పరిసర ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు దీపావళి శుభాకాంక్షలు
సేయింట్ జోసెఫ్ హైస్కూల్ ఇ/మీ
నర్సరీ టూ 10వ, తరగతి వరకు
కరీంనగర్ రోడ్ - హుస్నాబాద్
ఫాదర్ ఇ.విజయ్ కుమార్‌రెడ్డి
H.M & Correspondent
Cell: 9491139832



హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవ దీపావళి శుభాకాంక్షలు
మాంటిస్సోరి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్
నర్సరీ - 10వ తరగతి వరకు
రెడ్డి కాలనీ, హుస్నాబాద్ సెల్: 9393557714

హుస్నాబాద్ ప్రాంత రైతులకు, ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
ఆర్‌కే కాటన్ ఇండస్ట్రీస్ - పొతారం(s)
శ్రీ బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్ - పందిల్ల
గోమాత కాటన్ ఇండస్ట్రీస్ - హుస్నాబాద్
శ్రీరాజరాజేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ - పందిల్ల



ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

సిద్దిపేట క్రైం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించిన వరగంటి కమల, కూర నర్సింహులు, పంజ కిషన్, పెరంబూదుర్ నీలిమాదేవి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, కౌన్సిలర్లు నాయకం లక్ష్మన్, గుండ్ల యోగేశ్వర్, కూర బాల్‌రెడ్డి, ఆర్టీసి డిపో సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న రాజనర్సు

'జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతీ ఇంట్లో వెలగాలి'

కోహెడ, అకోబరు (ఆంధ్రజ్యోతి) 30: త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన గ్రంథాల ప్రచార కార్యక్రమం మండలంలోని తంగళ్ళపల్లి, శనిగరం గ్రామాల్లో ప్రబోధ సేవాసమితి ప్రతినిధులు బుధవారం ప్రచారం నిర్వహించారు. దీపావళి రోజున జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి అనే ఉద్దేశంతో ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు.